క్లుప్తంగా

'కంటి వెలుగు' శిబిరం పరిశీలన



శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

లక్సెట్టిపేట: మండలంలోని కొమ్ముగూడెం, వెంకట్రావుపేట గ్రామాల్లోని కంటి వెలుగు కేంద్రాలను జిల్లా వైద్యాధికారి సుబ్బారాయుడు మంగళవారం పరిశీలించారు. వైద్య పరీక్షల నిర్వహణ గురించి అడిగి తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు అరుణ, సతీష్‌కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'దాడి చేసిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి'

శ్రీరాంపూర్: ఇల్లందు ఏరియాలోని జవహర్ ఓసీపీలో రక్షణాధికారిపై దాడి చేసిన ఉద్యోగిపై కంపెనీ కఠిన చర్యలు తీసుకోవాలని సింగరేణి అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు అబ్దుల్‌ఖాదీర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ని బ్రాంచీ కమిటీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు సీఎండీకి లేఖ రాశారు. అక్కడ ఓసీపీలో విధుల్లో ఉన్న శివప్రసాద్ అనే రక్షణాధికారిపై శ్రీనివాస్‌రెడ్డి అనే ఫిట్టర్ ఉద్యోగి దాడి చేశారన్నారు. డ్యూటీలకు రాకుండా మస్టర్ వేయాలని ఒత్తిడి తెస్తే సదరు అధికారి నిరాకరించిన కారణంతో అతడిపై దాడి చేశారన్నారు. తను బీఆర్‌ఎస్ నాయకుడినని విర్రవీగుతూ అధికారిపై భౌతిక దాడి చేశారని ఆరోపించారు. గతంలో కూడా శ్రీరాంపూర్‌లో ఓ అధికారిపై దాడి జరిగిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఆ ఉద్యోగిని డిస్మిస్ చేయాలని సీఎండీని కోరారు.

మున్సిపాలిటీలో స్పెషల్ డ్రైవ్



పిచ్చి మొక్కలు తొలగిస్తున్న సిబ్బంది

బెల్లంపల్లి: మున్సిపాలిటీలో మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి కాంటా చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా చిత్తడిగా పెరిగిన చెట్ల కొమ్మలను, పిచ్చిమొక్కలను సిబ్బంది తొలగించారు. కాగా ఏపుగా పెరిగిన చెట్లను అవగాహన లేకుండా అనవసరంగా తొలగిస్తున్నారని, ఈ తీరుతో హరితహారం లక్ష్యం దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ కె.సమ్మయ్య, మున్సిపల్ రెవెన్యూ అధికారి ఆర్.భుజంగరావు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాలఅర్బన్: కార్పొరేట్ విద్యాసంస్థలు ఇంటర్నేషనల్, సీబీఎస్‌ఈ పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం డీఈవో యాదయ్యకు వినతిపత్రం సమర్పించారు. నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతులు లేకుండా కనీస వసతులు లేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాలిచ్చిన వారిలో పీడీఎస్‌యూ జిల్లా కన్వీనర్ సికందర్, నేషనలిస్టు స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేందర్, రాజేశ్, క్రాంతి, గోపాల్, వంశీ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన



ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని స్టోర్స్‌లో మంగళవారం పర్యావరణ పరిరక్షణపై ఏరియా పర్యావరణ అధికారి ప్రభాకర్ అవగాహన కల్పించారు. ఏరియాలో పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించి కొత్తగూడెం సింగరేణి మెయిన్ స్టోర్‌కు పంపించి అక్కడ డిస్పోజ్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వం గుర్తింపు పొందిన సంస్థకు రీసైక్లింగ్ కోసం టెండర్ ఇచ్చి పర్యావరణాన్ని కాపాడుతామని చెప్పారు. కార్యక్రమంలో స్టోర్ ఎస్‌ఈ పైడీశ్వర్, ఈఈ శ్రీధర్, యూనియన్ల ప్రతినిధులు ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు.

ధాన్యం.. దైన్యం

క్వింటాల్‌కు రూ.290 నష్టానికి అమ్ముకున్నా..



నా పేరు అజీమొద్దీన్. నాకు 100క్వింటాళ్ల వరిధాన్యం దిగుబడి రాగా, నెలరోజుల క్రితం సారంగపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద ఆరబోసాను. నెల రోజులు గడుస్తున్నా లారీలు రాక ఎలాంటి కొనుగోళ్లు జరగలేదు. కేంద్రం వద్దనే ధాన్యం ఉండడంతో ఆర్థికభారంతో పాటు వర్షం పడితే ధాన్యం తడిసిపోతాయని క్వింటాల్‌కు రూ.290నష్టానికి అంటే రూ.1,750కే దళారులకు అమ్ముకున్నాను.

సారంగపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేస్తున్న ప్రైవేట్ వ్యాపారులు



- నెలరోజులుగా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం
- గన్నీ సంచులు, లారీల కొరత అంటూ అధికారుల ఆలస్యం
- ఆర్థికభారంతో దళారులకు అమ్మి మోసపోతున్న రైతులు

మందమర్రిరూరల్: రైతులు పండించిన ప్రతీ గింజ ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2040 చెల్లించి కొంటుందని, వరిధాన్యం పండించిన రైతులు ఎలాంటి ఇబ్బంది పడకూడదని ప్రభుత్వం మండలాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. కానీ అధికారుల నిర్లక్ష్యమో లేక వసతుల కల్పనలో లోపమో కానీ కొనుగోలు చేయడంలో జాప్యం జరుగుతోంది. అన్నదాతలు కోసిన వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి నెల రోజులు గడిచినా ఇప్పటికీ కొనుగోళ్ల వ్యవహారం జరగడంలేదు. దీంతో కేంద్రానికి తీసుకొచ్చిన వరిధాన్యం ఎండకు ఎండి, వానకు తడిసి నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని వెంటనే ధాన్యం కొనుగోళ్లు జరపాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

సారంగపల్లి కేంద్రంలోనే వరిధాన్యం..

మందమర్రి మండలంలో పది గ్రామ పంచాయతీలు ఉండగా బొక్కలగుట్ట, సారంగపల్లి గ్రామ పంచాయతీల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కానీ కొనుగోళ్లు మాత్రం ప్రారంభించ లేదు. కొన్ని రోజులు గన్నీ సంచులు అందుబాటులో లేవని, మరికొన్ని రోజులు లారీలు అందుబాటులో లేవని, మరికొన్ని రోజులు ఇతర ప్రాంతాల నుంచి మండలానికి కేటాయించిన లారీలు గోదాములకు వెళ్లి అన్‌లోడ్ కాకుండా అక్కడే ఉన్నాయని అధికారులు సమాధానం చెబుతున్నారు. కానీ ఇంత వరకు సారంగపల్లి కేంద్రానికి ఒక్క లారీ కూడా రాలేదు. దీంతో రైతుల అవస్థలు వర్ణనాతీతంగా తయారయ్యాయి. నెలరోజుల నుంచి కేంద్రం వద్దనే ఉండాల్సి వస్తుందని రైతులు మండిపడుతున్నారు. కొంతమంది రైతులు ఆర్థిక భారంతో తక్కువ ధరకే దళారులకు అమ్ముకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేయడం గమనార్హం.

నెల రోజులుగా కొనుగోలు కేంద్రం వద్దే..



మూడు ఎకరాల్లో వరిధాన్యం పండించగా దాదాపు 60క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చింది. సారంగపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా మద్దతు ధర వస్తుందని తీసుకొచ్చాను. నెల రోజులైనా ఒక్క లారీ కూడా రాలేదు. ఇటీవల వర్షాలకు నానితే ఆరబోసాను. ఇప్పుడేమో ఎండలకు ఎండుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ధాన్యం కొనుగోలు చేయాలి.

శెట్టి శంకరయ్య, సారంగపల్లి

లారీలు అందుబాటులో లేవు..

మందమర్రి మండలంలో బొక్కలగుట్ట, సారంగపల్లిలో కొనుగోలు కేంద్రాలను చేర్పాటు చేశాం. సారంగపల్లి కొనుగోలు కేంద్రానికి లారీలు ఇంకా రాలేదు. ధాన్యం గోదాముల వద్ద అన్‌లోడ్ చేసే క్రమంలో ఆలస్యం అవుతుంది. ఈ కేంద్రానికి మంగళవారం సాయంత్రానికి తప్పకుండా లారీ వస్తుంది.

\- నరేష్, సీఈవో,
వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం మందమర్రి

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్



ఇంకుడు గుంతల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్

బెల్లంపల్లిరూరల్: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. బెల్లంపల్లి మండలం లింగాపూర్, తాళ్లగురిజాల గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డులో భాగంగా లింగాపూర్‌లో చేపట్టిన ఇంకుడుగుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణాలను, మురికి నీటి కాలువలు, పల్లె ప్రకృతి వనం, వన నర్సరీని పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అభివృద్ధి పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెల్లంపల్లి మండలంలోని సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను పరిశీలించారు. ప్రతీ ఒక్కరు చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకుని ఉన్నతంగా రాణించాలని సూచించారు. గ్రామీణ యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. తాళ్లగురిజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా క్లినిక్‌ను సందర్శించారు. ఆసుపత్రి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మహిళలకు వైద్య సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసమే వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మహిళా (క్లినిక్)క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో రాజేందర్, ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచులు అశోక్, వెంకటేశం, పంచాయితీరాజ్ ఏ.ఈ పరంజ్యోతి, ఏపీఎం శ్యామల, జేపీఎస్ ప్రసాద్, పీఈటీలు, క్రీడాకారులు, గ్రామస్తులు, తాళ్లగురిజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అనీష్, ఎవంజలీన్, హెచ్‌ఈవో సమ్మయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్: క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, వాలీబాల్‌ను వేస్తూ క్రీడా పోటీలు ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని, వీటిని జిల్లాలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలస్థాయి, జిల్లాస్థాయిలో రాణించి, రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజయ్య, జిల్లా యువజనుల క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వీఆర్‌ఏ జేఏసీ వినతిపత్రం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): తమ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించేలా చూడాలని జిల్లా వీఆర్‌ఏ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు.

దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య

కాసిపేట: మండలంలోని మల్కెపల్లిలో మంగళవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రొడ్డ లక్ష్మి, జెడ్పీటీసీ చంద్రయ్య, ఏడీఏ సురేఖ, తహసీల్దార్ దిలీప్‌కుమార్, వైస్ ఎంపీపీ విక్రమ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ నీల రాంచందర్, ఎంపీటీసీ భీంరావు, ఎంపీడీఓ ఎం.ఏ.ఆలీం, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముత్యంపల్లి రైతువేదికలో 81మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

10జీపీఏ సాధించిన బాలికకు సన్మానం

బెల్లంపల్లి: పదో తరగతి వార్షిక పరీక్షల్లో 10జీపీఏ సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని ముల్కల సాయివర్షితకు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సన్మానం చేశారు. ఏఎంసీ ఏరియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే చిన్నయ్య పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఏలూరి వెంకటేష్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ ఈ.రవికుమార్, ప్రధానోపాధ్యాయులు రాజా రమేష్, ఉపాధ్యాయులు, బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కమిటీ ఎన్నిక

కోటపల్లి: జిల్లాలోని మాదిగ హక్కుల దండోరా ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కోటపల్లి మండలకేంద్రంలో మంగళవారం మండల కమిటీని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోసుమాదిగ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అసంపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సుందిల్ల మొండి, ప్రధాన కార్యదర్శిగా బెల్లంపల్లి మల్లయ్య, యువజన అధ్యక్షుడిగా కొంకటి సుధాకర్‌రావును ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మంత్రి బాపు, స్వామి, ప్రశాంత్, మధునయ్య, మహేందర్, పురుషోత్తం పాల్గొన్నారు.

'పేదల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం'

కోటపల్లి: పేదల అభివృద్ధి కాంగ్రెస్‌తో సాధ్యమని చెన్నూర్ నియోజకవర్గ పీసీసీ సభ్యులు నూకల రమేశ్ అన్నారు. మండలంలోని కొత్త సుపాక గ్రామంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా మంగళవారం గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. కార్యక్రమంలో రాజబాపు, రాజన్న, మధుకర్, సతీశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

భీమిని: కన్నెపల్లి మండలంలోని రౌడీషీటర్లకు మంగళవారం ఎస్సై నరేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, ఎలాంటి గొడవలకు పాల్పడొద్దని సూచించారు. అనంతరం తహసీల్దార్ రాంచందర్ ఎదుట బైండోవర్ చేశారు.

పదో తరగతి టాపర్లకు సన్మానం

కన్నెపల్లి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నరేష్ పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. మండలంలోని పలు పాఠశాలల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులు పుల్లూరి వైష్ణవి, ఇ.అంజలి, సీహెచ్.అఖిల, కొండగొర్ల సిద్ధార్థ్, కొండి అభిషేక్‌ను శాలువాతో సన్మానించారు.

హోరాహోరీగా సీఎం కప్ పోటీలు



జ్యోతి వెలిగిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి



లక్సెట్టిపేట: ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు



భీమారంలో విజేతలకు బహుమతులు

మందమర్రిరూరల్/కోటపల్లి: క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి అన్నారు. కోటపల్లి, మందమర్రి మండలాల్లో మంగళవారం సీఎం కప్ మండలస్థాయి పోటీలు నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఎంపీపీ మంత్రి సురేఖ, డీఆర్‌డీవో శేషాద్రితో కలిసి ఆమె ప్రారంభించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, తహసీల్దార్ సునీల్‌కుమార్, సీఐ విద్యాసాగర్, జెడ్పీ కో ఆప్షన్ అజ్గర్, సర్పంచ్ రాగం రాజక్క, నాయకులు గట్టాగౌడ్, రామయ్య, రాగం స్వామి తదితరులు పాల్గొన్నారు.

'క్రీడాకారుల ప్రతిభ కోసమే ఆటల పోటీలు'

తాండూర్: క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం కోసమే సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ప్రణయ్‌కుమార్ తెలిపారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం క్రీడా పోటీలు ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులు పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శంకర్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ కవిత, ఎస్సై రాజశేఖర్, ఎంఈవో ప్రభాకర్, ఎంపీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

భీమారం: సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మంగళవారం సీఎం కప్‌తో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ వాసంతి, సర్పంచ్ రాంరెడ్డి, ఎస్సై రాజవర్ధన్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్‌గుప్తా, జెడ్పీటీసీ కొటారపు సత్యనారాయణ, తహసీల్దార్లు రాంచందర్, లక్ష్మీరాజయ్య, ఎంపీడీఓ రాధాకిషన్, ఎంపీఓ సబ్దర్‌ఆలీ, సతీష్ పాల్గొన్నారు.

భీమిని: కన్నెపల్లి, భీమిని మండలాల్లో సీఎం కప్ ఆటల పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. భీమిని మండలంలో ట్రెయినీ కలెక్టర్ గౌతమి హాజరై ప్రారంభించారు. కీడ్రలతో మానసికోల్లాసం కలుగుతుందని సూచించారు. కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, ఖోఖో తదితర ఆటలు నిర్వహించగా, గెలుపొందిన క్రీడాకారులకు మెమోంటోలు అందజేశారు. అనంతరం భీమిని పాఠశాలలో 'మనఊరు-మనబడి' పనులు పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి, బెల్లంపల్లి

జన్నారం: సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు జన్నారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో పలు గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీలో జన్నారం గ్రామ జట్టు మొదటిస్థానం, చింతగూడ జట్టు రెండో స్థానంలో నిలిచింది. వాలీబాల్‌లో ధర్మారం మొదటి స్థానం, చింతగూడ రెండోస్థానం, ఖోఖోలో ఇందన్‌పల్లి మొదటిస్థానం, చింతలపల్లి రెండో స్థానం, 200మీటర్ల పరుగుపందెంలో కుశాల్(ఇందన్‌పల్లి) మొదటి, హర్షిత్(ఇందన్‌పల్లి) రెండో స్థానం, మణిదీప్(ఇందన్‌పల్లి) మూడో స్థానం, 400మీటర్ల పరుగుపందెంలో మణిదీప్ మొదటి, తిరుపతి రెండో స్థానం, మోతీరామ్ మూడో స్థానంలో నిలిచినట్లు ఎంపీడీవో అరుణరాణి తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సతీశ్, ఎంఈవో విజయ్‌కుమార్, ఎంపీవో రమేశ్, వైస్ ఎంపీపీ వినయ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, ఎస్సై తానాజీ నాయక్, పొనకల్ సర్పంచ్ జక్కు రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ భరత్‌కుమార్ పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా వ్యవసాయాధికారి కల్పన ప్రారంభించారు. కోకో, అథ్లెటిక్స్, ఇతర క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ జ్యోత్స్న, ఎంఈవో రవీందర్, స్పోర్ట్స్ అధికారి శ్రీకాంత్, రఘునాథ్‌రెడ్డి, జీవరత్నం సర్పంచ్‌లు పాల్గొన్నారు.

డెంగీ నివారణపై అవగాహన



భీమినిలో అవగాహన కల్పిస్తున్న వైద్యులు



కోటపల్లిలో ర్యాలీ



వేమనపల్లిలో...

లక్సెట్టిపేట/చెన్నూర్‌రూరల్/మందమర్రిరూరల్/కోటపల్లి/వేమనపల్లి/నెన్నెల/భీమిని/తాండూర్: డెంగీ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యులు సూచించారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఊరూరా ర్యాలీలు నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.



వెంకట్రావుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు



తాండూర్: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది



చెన్నూర్‌రూరల్: కన్నెపల్లిలో ర్యాలీ



మందమర్రిరూరల్: అవగాహన కల్పిస్తున్న వైద్యులు



నెన్నెలలో...

చెన్నూర్‌లో స్పందన కరువు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ

చెన్నూర్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి పోటీలు ప్రారంభించగా ఎండలు తీవ్రంగా ఉండడంతో క్రీడాకారుల నుంచి స్పందన కరువైంది. 15 నుంచి 17వరకు పోటీలు నిర్వహించాల్సి ఉండగా మంగళవారం నాటికే పోటీలు ముగిశాయి. కేవలం 80మంది క్రీడాకారులే పోటీల్లో పాల్గొనడం విశేషం. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఎంపీపీ మంత్రి బాపు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోతె తిరుపతి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్‌దేశ్‌పాండే, మున్సిపాల్ కమిషనర్ గంగాధర్, ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభం

చెన్నూర్‌రూరల్: మండలంలోని సోమనపల్లిలో మంగళవారం సమ్మక్క, సారక్క భవన నిర్మాణ పనులను సర్పంచ్ శారద ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తుమ్మల లావణ్య, తిరుపతిరెడ్డి, పీఆర్‌ఏఈ శివకుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.